## కేంద్రంలో బీజేపీ మూడోసారి
# అధికారంలోకి రావడం ఖాయం



3లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 8 , మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# సత్తుపల్లిలో త్రిముఖ పోటీ







గెలుపు పై
ఎవరి అంచనాలు వారివే
- ఎండలో చెమటోడ్చుతున్న బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్
- ఆర్ ఆర్ ఆర్ గెలుపు లాంచనమే
- మెజారిటీ కోసమే తమ ప్రచారమంటున్న ఎం.ఎల్.ఏ డా.మట్టా
- నామాకు మరో అవకాశం అంటూ సండ్ర
- ఒక్క అవకాశం ఇవ్వాలంటున్న తాండ్ర

2లో..

సూర్య బ్యూరో/సత్తుపల్లి మేజర్ న్యూస్: సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్య త్రిముఖ పోటీ నడుస్తుంది. గెలుపు పై ఎవరి అంచనాలు వారే వేసుకుంటూ, ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో భాగంగా మండు టెండలో చెమటోడ్చుతున్నాయి మూడు పార్టీలు. గతంలో సత్తుపల్లిలో ముఖ్యంగా రెండు పార్టీల మధ్య నువ్వా, నేనా అన్నట్లు పోటీ సాగేది . ఈసారి ఎన్నికల్లో అందుకు భిన్నంగా బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రచార హెూరుతో ప్రజల్లో చర్చకు తెర లేపటమే కాకుండా , అడుగడుగునా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ రేసులో ముందుకు రావటంతో ద్విముఖ పోటీ కాస్తా, త్రిముఖ పోటీగా మారింది.

2లో..


## కొట్లాడి సింగరేణిని
# కాపాడుకుందాం



2లో..

- కొత్తగూడెం ప్రాంత ప్రజలతో ఎంతో అనుబంధం ఉంది
- హామీల సంగతేమిటని కాంగ్రెస్ను నిలదీయండి
- హేమచంద్రాపురం నామ సమక్షంలో చేరికలు
- కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్, రుద్రంపూర్ లో నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారానికి అనూహ్యమైన స్పందన

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ )– కేంద్రంతో పోరాడి, వత్తిడి తెచ్చి సింగరేణి సంస్థను, కార్మికుల భవిష్యత్ ను కాపాడుకున్నా మని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం రుద్రంపూర్ 5 ఇంక్లైన్తో పాటు సింగరేణి ప్రధాన కార్యాలయం తదితర ప్రాంతాల్లో నామ మంగళవారం విస్తృతంగా పర్యటించి, నిర్వహించిన , ఎన్నికల ప్రచారానికి అనూహ్యమైన స్పందన లభించింది. నామకు ఆప్యాయంగా సాదర స్వాగతం పలికి అక్కున చేర్చుకున్నారు.



# జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం,(సూర్య బ్యూరో):** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నాయకన్ గూడెం చెక్ పోస్ట్, తిరుమలాయపాలెం మండలం, సుబ్లేడ్ క్రాస్ రోడ్ లో గల జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈనెల 13 వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు ఇరువైపులా వచ్చి పోయే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో
# భారీగా చేరికలు



3లో..

**ఖమ్మం సూర్య ప్రతినిధి:** మండలంలోని నాయకన్ గూడెం నుంచి కంచర్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

# మూడో నెంబర్ గుర్తుందా..!





- సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి
- ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి
- సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్
- కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి...
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అమ్మా.... అక్క... బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు.

2లో..

# కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం





**వైరా. సూర్యమేజర్ న్యూస్:**

కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆ పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వినోద్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం బైక్ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. వైరా శాస్తానగర్ లోని సాయిబాబా ఆలయంలో మాజీ మంత్రి కమల్ చంద్ బాంధ్య దేవ్ మంజు జియో కాకతీయ తో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్ షో ప్రారంభం సందర్భంగా వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి డప్పు కొట్టి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎంపీ అభ్యర్థి వినోద్‌రావు. కమల్ చంద్ బాంధ్ దేవ్ జియో మాట్లాడుతూ కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. దేశంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400 సీట్లు గెలువడం ఖాయమన్నారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి వినోద్ రావు సునాయాసంగా గెలుస్తారని పొంగులేటి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ ప్రభుత్వాన్ని గాడిద గుడ్డు పేరుతో చలోక్తులు విసురుతున్నారని, అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు.

# వినోదరావు విజయం కోసం

## మండల అద్యక్షుడు పాలకొల్లు శ్రీను ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 13న జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ బిజేపి అభ్యర్ది తాండ్ర వినోదరావు విజయాన్ని కోరుతూ బిజేపి మండల అద్యక్షుడు పాలకొల్లు శ్రీను ఆద్వర్యంలో బిజేపి నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిదిలోని తాళ్ళమడ,నారాయణపురం గ్రామంలో స్ట్రీట్ కార్నర్,పట్టణంలోని పలు దుకాణాలలో సమావేశాలు ఏర్పాటు చేశారు ఈ సమావేశాలలో రాష్ట్ర కిసాన్ మోర్చా అద్యక్షుడు కొండపల్లి శ్రీదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావులు హజరై ప్రజలకు దేశ ప్రదాని నరేంద్ర మోడీ అందించిన పథకాలను వివరించారు,ఈ నెల 13న జరిగే



ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్దించారు. స్థానికుడైన తాండ్ర వినోద రావు ను గెలిపించటం ద్వారా ఖమ్మం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఆచంట నాగస్వామి,రమణ దీక్షితులు, సర్వేశ్వరరావు, పొన్నగంటి

# మోడీ సైనికుడు వినోద్ రావుకే కమ్మ సమాజం ఓటు

**కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో వక్తల స్పష్టీకరణ**

**ఎన్టీఆర్, చంద్రబాబులపై ప్రశంసలు**

**కమలాన్ని గెలిపించి మోడీ జీని బలపరచాలి: బస్తర్ మహారాజు పిలుపు**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

మూడో సారి ప్రధాని కాబోతున్న మోడీ జీ ని బలోపేతం చేయడంలో భాగంగా ఖమ్మం లో బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును భారీ మెజారిటీతో గెలిపించి లోక్ సభకు పంపాలని ఖమ్మం లో మంగళవారం జరిగిన కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు పిలుపునిచ్చారు. బీజేపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన సప్తపది ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కమ్మ ఆత్మీయ సమ్మేళనం బీజేపీ అనుకూల వాతావరణం సృష్టించి ఎన్ డీ ఏ భాగస్వామ్య పక్షాల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ – నట సార్వభౌమ ఎన్ టీ రామారావు ఆత్మగౌరవం కాపాడడం కోసం కృషి చేస్తే, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడి విజన్ తెలుగు ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకుపోయిందని అన్నారు. ప్రియతమ ప్రధాని మోడీ జీ విజన్ తో దేశంలో వివిధ ప్రాంతాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే మన ఖమ్మం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందని చెప్పారు. గత పది సంవత్సరాలుగా తనకు సేవా రంగంలో ఉన్న అనుభవం చూసి నరేంద్ర మోడీ తనకు అవకాశం ఇచ్చారని తెలిపారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తనకు తెలుసునని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. మన వాళు



ౢ పెద్ద సంఖ్యలో విదేశాల్లో మంచి మంచి పొజిషన్లో ఉన్నారు గానీ ఇక్కడి అభివృద్ధి శూన్యమని అన్నారు. ఐటీ హబ్, సోషల్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ వంటి ఆలోచనలు ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ దృష్టి మన ఖమ్మం మీద ఉందనీ చెప్పారు. అందరూ ఎంపీ అభ్యర్థులే అనుకుని తెలుగు తమ్ముళ్లు అందరూ విజయం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. బస్తర్ రాజు, కాకతీయ వంశానికి చెందిన కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ మాట్లాడుతూ– సేవా భావం గల మచ్చలేని మనిషి వినోద్ రావును గెలిపిస్తే అనేక కేంద్ర పథకాలు వస్తాయన్నారు. అన్నివర్గాల ప్రజలు శ్రేయస్సు కోసం పాటుపడే మోడీ జీ దేశాన్ని ప్రగతి పథంలో పరుగులెత్తిస్తున్నారని చెప్పారు. ఎన్ టీ ఆర్, వారి కుమార్తె పురంధరేశ్వరి తమ రాజ ప్రాసాదానికి వచ్చారని, చంద్రబాబు నాయుడు కూడా తనకు పరిచయం ఉన్నవారేనని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న తన తాతను కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపిందని, ఆ పార్టీని పారదోలాలని అన్నారు. 13 వ తేదీన ఉదయాన్నే వెళ్లి 4వ నంబర్ మీద ఉన్న కమలం పువ్వు గుర్తు మీద మీ విలువైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కమ్మ సేవా సమితి ఆత్మీయ సమావేశంలో టిటిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర,ఆర్ ఎం వరలక్ష్మి,కళ్యాణం లక్ష్మీపతి, కొండబాల కరుణాకర్,మల్లెంపాటి అప్పారావు గుత్తా సీతయ్య నున్న నవీన్ పృద్వి లక్ష్మణ్ లు, బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు







వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ వీరారెడ్డి ఆధ్వర్యంలో నాయకన్ గూడెం, అజ్మీరా తండా, హర్మాన్ తండా, గోరీలపాడు నుంచి హస్తం గూటికి.. ఇంకా అజ్మీర తండా, హర్మాన్ తండా, గోరిలపాడు నుంచి పలువురు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అన్ని వర్గాల వారికి లబ్ధి కలుగుతుందని చెప్పారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**పార్టీ లో చేరిన వారిలో..:** మాజీ సర్పంచ్ రాములు,మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు మండవ వీరా నాగుల్, , మాజీ వార్డు సభ్యులు దానబోయిన నాగేశ్వరరావు,దానబోయిన శీను, బుర్రి యలమంచి,ఎండి అక్బర్ షరీఫ్, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీటీసీ లు లింగారెడ్డి,సింగం దామోదర్, జహంగీర్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు మారోజు భీష్మ చారీ,గొల్లపూడి వీరన్న, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కంచర్ల సుధీర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ పిస్టల్ తో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన దంపతులు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

**ఖానాపురం హావెలి సి.ఐ భాను ప్రకాష్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

నకిలీ పిస్టల్ తో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన దంపతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఖానాపురం హావెలి సిఐ భానుప్రకాశ్ తెలిపారు. నగరంలోని కవిరాజ్ నగర్ నివాసం వుంటున్న ఓ వ్యాపారిని ఈ నెల 1 వ తేది మధ్యాహ్నం సుమారుగా 3:30 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చోరబడి నక్సలైట్లమని, అర్జెంటుగా లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వలేకపోతే చంపుతామని నకిలీ పిస్టల్ చూపించి బెదిరించారు. చివరకు .5000/- రూపాయలు తీసుకొని వెళ్లిపోయారు. బాధితులు ఖమ్మం ఆర్బన్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 252/2024, యు/ఎస్ 386 ఐ.పి.సి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో శ్రీశ్రీ సర్కిల్ లో సోమవారం చేపట్టిన వాహనాల తనిఖీలో అనుమానాస్పద కనిపించిన ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా వారిలో రాయల వెంకటేశ్వర్లు ఎస్.వి.రెడ్డి 45 సం.లు, వృత్తి, కూలీ, నివాసం, పల్లిపాడు గ్రామం కొణిజర్ల మండలం. అతని భార్య రాయల శ్రీలత 36 సం,, వృత్తి, టైలరింగ్, కూరగాయల వ్యాపారం చేస్తున్నట్లు, ఇటీవల నగరంలోని ఓ వ్యాపారిని బెదిరించినట్లు నిందుతులు పోలీసు విచారణలో వెల్లడించారని సిఐ తెలిపారు. సులువుగా డబ్బు సంపాదించాలని నేర ప్రవృత్తిని ఎంచుకోన్నారని, గతంలో 12 కేసుల్లో నిందుతులుగా వున్నట్లు తెలిపారు.నిందుతుల నుండి మూడు వేల నగదు, బోమ్మ పిస్టల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇలాంటి దందాలు,దౌర్జన్యాలు బెదిరింపులకు ఎవరైనా పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

## తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం,(సూర్య బ్యూరో):** ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ.... పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు.

## శబరిమలలో తిరుపతి దేవస్థానంలో లాగా సౌకర్యాలు కల్పించాలి

**భక్తులను నియంత్రించడాన్ని వ్యతిరేకిస్తున్నాం**

**స్పాట్ బుకింగ్ ఎత్తివేయడం సరికాదు**

**రోజుకు 80 వేల మందికి దర్శనం పరిమితి ఎత్తివేయాలి**

**ధక్షిణాది రాష్ట్రాల అయ్యప్ప సేవా సంఘాలతో చర్చలు జరపాలి**

**కేరళా ట్రావెన్ కోర్ దేవస్థానం ఏక పక్ష నిర్ణయాలు వద్దు**

**అఖిల భారతీయ ధర్మ ప్రచారసభ రాష్ట్ర అధ్యక్షుడు తిరుమల రావు**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** కేరళ రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానంలో లాగా శబరిమలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, భక్తులను నియంత్రించే నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ(ఏబీఏపీ) తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్రావు, కార్యదర్శి పుల్లం రాజులు పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరుల తో మాట్లాడుతూ, కేరళా ట్రావెన్ కోర్ దేవాస్థానం ఏక పక్ష నిర్ణయాలు తీసుకోరాదని, సౌకర్యాలు కల్పించాలని ఏబీఏపీ జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు కేరళ ప్రభుత్వం, ట్రావెన్ కోర్ ట్రస్ట్ బోర్డుకు లేఖ రాశారని చెప్పారు. రోజుకు 80 వేల మంది భక్తులకు మాత్రమే అయ్యప్ప ధర్శనం చేసుకునేలా వర్చువల్ (ఆన్లైన్) బుకింగ్ పై పరిమితి విధిస్తామని అధికారులు ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రోజు రోజుకు శభరిమలకు భక్తుల రద్దీ పెరుగుతున్నందున కేరళ ప్రభుత్వం ట్రావెన్ కోర్ దేవస్థానం వసతులు పెంచి మరింత భక్తులు అధికంగా దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సింది పోయి, భక్తులను దర్శనం చేసుకోకుండా నియంత్రనావిదానాలకు పాల్పడడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అంతే కాకుండా స్పాట్ బుకింగ్ ఎత్తివేయడం సరైంది కాదన్నారు. వెంటనే 80 మంది భక్తుల దర్శనం పరిమితిని ఎత్తివేయాలని, స్పాట్ బుకింగ్ విదానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పోలీసుల నుంచి వర్చువల్ క్యూవిదానంను దేవస్థానం బోర్డు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పోలీసుల ఆధ్వర్యంలోనే వర్చువల్ క్యూ విధానం సక్రమంగా కొనసాగిందన్నారు. గత సీజన్లో అయ్యప్ప స్వామి దర్శనానికి కనీసంగా 12 నుంచి 18 గంటల సమయం పట్టిందని, దేవస్థానం బోర్డు వారు అయ్యప్ప భక్తులకు సరైన సమయంలో స్వామి వారి దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. క్యూ లైన్లో ఎలాంటి సౌకర్యాలు, తాగు నీరు, కూర్చునేందుకు కనీస వసతి, సులబ్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలేదన్నారు. ఆహార పదార్థాలు అందించలేదన్నారు. దక్షిణాది రాష్ట్రాల అయ్యప్ప సేవా సంఘాల ప్రతినిధులతో కేరళ ప్రభుత్వం శభరిమల ట్రావెన్ కోర్ బోర్డు చర్చలు జరిపి అభ్రాయాలు సేకరించి సమిష్టి నిర్ణయాలు తీసుకొవాలని, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన పనులు పూర్తి చేయాలి

**రిటర్నింగ్ అధికారి వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



పోలింగ్ కేంద్రాల కనీస సౌకర్యాల కల్పన పనులు ఈ నెల 10 లోగా పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న లోకసభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు ఒక రోజు ముందుగానే చేరుకుంటాయని, అందుకు వీలుగా ఈ నెల 10 లోగా మంజూరు పనులన్నీ పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 438 పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ. 13.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుండి 50 వేలు అడ్వాన్స్ గా ఇచ్చామన్నారు. ఎంపిడిఓ లకు రూ. లక్ష చొప్పున నిధులు విడుదల చేశామన్నారు. ఎంపిడిఓ లు పనుల పూర్తికి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో క్రొత్తగా టాయిలెట్ కమ్ బాత్రూం ల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చినట్లు, ఇట్టి పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి నీటి అవసరాలకు సంప్ లు లేని పాఠశాలలకు ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు, అట్టి ఇబ్బందులు కలగకుండా ఆయా పాఠశాలల్లో సంప్ ల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చామని, అట్టి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్డీఎఫ్, సిడిఎఫ్ ల క్రింద చేసిన మంజూరు పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజుకు ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో క్యూ లో ఉన్న ప్రతిఒక్కరికి నీడ ఉండాలని, ఈ దిశగా షామియానాల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. చల్లని త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. వడ గాలుల దృష్ట్యా పోలింగ్ సిబ్బంది సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ రోజున సీనియర్ సిటీజన్స్, దివ్యా%శీ%గుల రవాణాకు వాహనాలు ఏర్పాటుచేస్తున్నట్లు, అట్టి వాహనాలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్టిక్కరింగ్ చేయాలని, ఈ వాహనాలను పోలింగ్ కేంద్రం లోపలకు క్యారిడార్ వరకు అనుమతించేలా చూడాలని ఆయన తెలిపారు. ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ తో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఇఓ సోమశేఖరశర్మ, జెడ్పీ సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, విద్యాశాఖ ఇఇ నాగశేషు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**



జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి దృష్ట్యా అధికారులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుధవారం సాయంత్రంలోగా ఖమ్మం నగరపాలక సంస్థ కు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరాలో నాణ్యత విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సురక్షిత త్రాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కడైనా లీకేజీలు ఉంటే నీరు కలుషితమవుతుందని, ఇందుకై జాగ్రత్తలు తీసుకోవాలని, లీకేజీలను వెంటనే నియంత్రించాలన్నారు. త్రాగునీటి వనరులు లేని ప్రాంతాలకు ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. క్రొత్త కాలనీలకు లైన్లు వేసి, కనెక్షన్లు ఇచ్చి, నీటి సరఫరా కు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. బోర్లు ఎండిపోయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. త్రాగునీటి సమస్యలకు వెంటనే స్పందించాలని, అధికారులు సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనుల క్రింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని చిన్న/సన్నకారు రైతులు సంబంధిత ఎంపిడివో, అదనపు ప్రోగ్రాం అధికారులను సంప్రదించి, ట్రాక్టర్ రవాణా ఖర్చును భరించి, ఉచితంగా పూడిక మట్టిని తమ పంట పొలాలకు తీసుకెళ్లవచ్చని ఆయన అన్నారు. ఉపాధి హామీ క్రింద జిల్లాలోని 20 మండలాల్లో 304 చెరువు పూడికతీత పనులు 277 గ్రామ పంచాయతీలో జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెరువు పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని ఇప్పటి వరకు 3820 మంది రైతులు తమ పొలాలకు తరలించుకుంటున్నట్లు ఆయన అన్నారు. పూడిక మట్టితో చాలా లాభాలు ఉన్నట్లు, పూడిక మట్టి పంటకు జీవమని కలెక్టర్ అన్నారు. చెరువు మట్టిలో ఎన్నో పోషక విలువలుంటాయని, తగినంత పాళ్లలో నత్రజని, పొటాషియం, ఫాస్పరస్, జింక్, బోరాన్, సేంద్రియ కార్బన్ పదార్థాలు, మొక్కల ఎదుగుదలకు దోహదం చేసే బ్యాక్టీరియా లు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనల్లో తేలిందని ఆయన తెలిపారు. రైతులు పూడిక మట్టి వాడడం వల్ల 50 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని ఆయన అన్నారు. పూడిక మట్టి పంటలకు సేంద్రియ ఎరువుగా పనిచేస్తుందని, రైతుల పంట సాగుకు అయ్యే ఖర్చు కూడా తగ్గి, భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని, పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ లో చేరిక



## -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఇల్లందుకు చెందిన పలువురు టిఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి , ఎమ్మెల్యే లు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ నిర్వహించే కార్యక్రమాలను చూసి ఆకర్షితులై చేరుతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములై పార్లమెంట్ సభ్యుల్ని గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.చేరిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ భాష, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగల్ల మాధవరావు, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆజాం, 16 వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత, మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పర్రె శ్రీనివాస్, పెండ్యాల హరికృష్ణ, మేకల శ్యామ్, నూకల మురళీకృష్ణ, పాలెపు ఆనంద్, వీరన్న, బొల్లాం సతీష్, బుర్ర రమేష్, సామంతరావు రమేష్, బోల్లి అయిలయ్య, బోశాల దుర్గారావు, ఎస్.కె అస్విప్, ఎస్ కే ఆఫీజ్, ఆదూరి రవి, సైబాస్, బాబ్జి లు ఉన్నారు.

# వడ్డేపల్లి జీవితం స్ఫూర్తిదాయకం..

## -ఘనంగా 30వ వర్ధంతి వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)- అణగారిన వర్గాలకు వడ్డేపల్లి నాగేశ్వరావు నాయకత్వ పటిబ స్ఫూర్తిదాయకమని చంద్రుగొండ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వడ్డేపల్లి స్మారక చిహ్నం వద్ద మంగళవారం ఆయన 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు, పలు పార్టీల నాయకులు, వడ్డేపల్లి అభిమానులు పాల్గొని ఘన నివాళి అర్పించి మాట్లాడుతూ వడ్డేపల్లి జీవితం ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆయన స్నేహానికి ఇచ్చిన విలువ మరువలేనిదని, అలాంటి నాయకుడు మనల్ని విడిచిపెట్టి మూడు దశబ్దల కాలాలవుతున్న మరిచిపోలేకపోతున్నా మన్నారు. ప్రతి కార్యకర్తకు నాయకుడిగా ఎదగాలనుకునే వారికి ఆయన నాయకత్వ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కుటుంబ సభ్యులు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ లో చేరికలు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు , పెయింటింగ్ అసోసియేషన్ కు చెందిన వర్కర్స్ సీపీఐ పార్టీ లో చేరారు.మంగళవారం శేషగిరి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం.కోసం రాజీ లేని పోరాటాలు కమ్యూనిస్టు లతోనే సాధ్యమన్నారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు పని చేస్తున్నారని చెప్పారు.. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ పెయింటింగ్ కాంట్రాక్టర్ అయిలూరి గోపాల్ రెడ్డి , సిపిఐ 29 వార్డ్ కు చెందిన వివిధ పార్టీ ల నాయకులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో 29 వార్డు సిపిఐ నాయకులు మంచినీళ్ల విజయ్, గడసాని వినేష్, గుడివాడ రాము, సిపిఐ పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలి

## -మాజీ ఎన్ఎస్ఈ జిల్లా అధ్యక్షుడు ముక్తివి గిరీష్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచలో ఎన్ఎస్ యుఐ యువజన కాంగ్రెస్ సంయుక్త సమావేశం మాజీ ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ముక్తేవి గిరీష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 700 మందికి పైగా కొత్త ఓటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ ఓటర్లను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఈ ఎన్నికలు మతతత్వ పార్టీకి , సెక్యులర్ పార్టీకి జరుగుతున్నదన్నారు. ప్రతి ఒక్కరు రాబోవు రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని శక్తి వంచన లేకుండా కృషి చేసి కాంగ్రెస్ పార్టీని భారతంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్ మరియు షేక్ ఆబిద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, కట్ట సమ్మయ్య, బుడుగ కిరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్ సాయి, కొమ్మరాజుల విజయ్, రెడ్డి మల్ల శివ మణికంఠ, సాయి, ప్రదీప్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ కేటిపిఎస్ ఎంప్లాయిస్ తో మంగళవారం గేట్ మీటింగ్ జరిగింది. అనంతరం పాల్వంచ 5వవార్డ్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు పాల్వంచ సబ్ స్టేషన్ ఎదురుగా అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు,ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ,డిసిఎంఎస్ ఛైర్మెన్ కోత్వల శ్రీనివాస్,పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు, సీనియర్ నాయకులు ఎస్వీఆర్ కే ఆచార్యులు,బత్తుల వెంకటేశ్వరరావు,మైనార్టీ నాయకులు గౌస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాల్వంచ అధ్యక్షులు పటాన్ సత్తార్, ఎస్ సి సెల్ నాయకులు బోగిని సందీప్,సమ్మెట వెంకట అప్పారావు,ఇజ్జగాని రవిగౌడ్,ఖాజా,సి హెచ్ శేఖర్,కొత్తపల్లి రవి,నందిగామ జయరాజు,అస్మ,శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో గాలి దుమారం భీభత్సవం

## - ఇంటి కప్పును లేపుకు వెళ్ళిన గాలి

-ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మంగళవారం సాయంత్రం ఇల్లందు పట్టణంలో వీచిన గాలి దుమారం మూలంగా పలు గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా స్థానిక కోర్టు వెనకాల గల వీధిలో సుమారు వంద సంవత్సరాల చరిత్ర గల చెట్టు గాలి బీభత్సానికి నేలకొరిగింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణాస్తం జరగకపోవడం తో భస్తీ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా గాలి దుమారానికి ఓ ఇంటి పైకప్పు తో సహా లేచిపోయి ఇంట్లో సమానులన్నీ విధ్వంసం అయ్యాయి. మున్సిపల్ అధికారులు సంబంధించి మాకు న్యాయం చేయాలని ఆ బస్తివాసులు కోరుతున్నారు. జెకె కాలనీ, 24 ఇంక్లైన్ ఏరియా, కరెంట్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో చెట్ల విరిగి రోడ్డుమీద పడటంతో ట్రాఫిక్ స్తంభించింది.





# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుంచి 100 కుటుంబాలు మంగళవారం చేరాయి. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మంచి పనులు బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. రైతుల ఎకౌంట్లోకి రైతుబంధు డబ్బులు జమ కావటం బిఆర్ఎస్ చేసిన కృషి అని, అదేవిధంగా ప్రజలకు మంచి జరిగే విధంగా ప్రతి కార్యక్రమంలో బిఆర్ఎస్ ముందు ఉంటుందని తెలిపారు. యువకులు బిఆర్ఎస్ మీటింగ్ ఆచరించి కారు గుర్తు పై ఓటేయాలని కోరారు.బి.అర్.ఎస్ పార్టీ లో చేసిన వారిలో సిపిఐ పార్టీ నుండి తరాల దామోదర్, మామిల్ల వీరాస్వామి, తరాల లింగయ్య,తరాల సతీష్, తరాల వెంకట నారాయణ, ఉకే శ్రీను, కాంగ్రెస్ పార్టీ నుండి జక్కుల శ్రీను, కొంపెల్లి వెంకన్న, పూర్ణా చారి,వివిధ పార్టీ ల నుండి తరాల రమేష్, ధర్మరాజుల రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పలనేని వెంకట రమణ, వనమా రాఘువ, లక్ష్మీదేవిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు, ఉర్దుఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ఎంపీపీ భదావత్ శాంతి, ఎంపిటీసీ తరాల రామ్మూర్తి, ఆకుతోట ఆంజనేయులు, కనకరాజు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**- డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- దేశంలోని మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహంలో మైనారిటీ నాయకులు ఎస్ డి .కరీముల్లా నాయకత్వంలో సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ యువజన నాయకులు రెడ్డిమల్ల మణికంఠ నాయకత్వంలో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో ఆర్డినేటర్ కనమతరెడ్డి సూర్య నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుబలహీన, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎం.డి. కరీముల్లా, ఏనుగుల వెంకటేశ్వర్లు, ఖాజా మొహినుద్దీన్, ఎస్. కె నజీర్, ఎం.డి సాదిక్ పాషా, ఎస్. కె. యాకుబ్ అలీ, రెడ్డిమల్ల మణికంఠ, తంబల్ల నాగసత్యం, మాదిరాజు సంతోష్, వేములపల్లి సాయి ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, సందుపట్ల శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.ః

## ఎన్నికలవేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రహమాన్**




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డిఎస్పి ఎస్కే అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ గ్రామంలో సాయుధ బలగాలతో పోలీస్ మార్చ్ ఫాస్ట్ కవాతు నిర్వహించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి రావిచెట్టు బజార్ బ్రాహ్మణ బజార్ ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ప్రధాన సెంటర్ వరకు పోలీస్ మార్చ్ ఫాస్ట్ కవాతు నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ఉద్దేశించి డిఎస్ పి రెహమాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో దేశాన్ని, మనల్ని, పాలించే వ్యక్తులను ఎన్నుకునే అవకాశం మనకు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశ ప్రతిష్టతను, దేశ సార్వభౌమాన్ని, కాపాడే సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఎన్నికలవేళ గ్రామాల్లో శాంతిభద్రతలకు విగాథం కలకుండా ముందస్తుగా కొంతమందిని గుర్తించి బైండోవర్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలవేళ గ్రామాల్లో ఎవరు శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన అట్టి వారిపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఎన్నికల్లో వారిపై బైండోవర్లతోపాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరిగేలా అన్ని పార్టీల నాయకులు వివిధ కుల సంఘాలు మండల ప్రజలు పోలీసువారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు, చుంచుపల్లి, సిఐలు ఎ ఇంద్రసేనారెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, అన్నపురెడ్డిపల్లి, ఎస్సైలు మాచినేని రవి, రమణారెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో ఆర్ఆర్ఆర్ ముమ్మర ప్రచారం

**-పాల్గొన్న పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైనల్స్ అయితే పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్స్ అని, సెమీ ఫైనల్స్‌లో తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ సత్తా చాటుతామని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘు రాంరెడ్డి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్, మధువన్ హొటల్, గణేష్ టెంపుల్, పాల్వంచ లోని అంబేద్కర్ సెంటర్, కేటీపిఎస్ గేట్ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో అభివృద్ధి కన్నా, అవినీతి బాగా జరిగిందని అందుకే ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించి కారును షెడ్డుకు పంపించారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామిని తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తె మరింత అభివృద్ధి జరుగుతుంది కావున హస్తం గుర్తుపై ఓటేసి అధిక మోజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సీపీఎం, టీజెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలను కలిసిన జూపల్లి రమేష్



అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)-సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ మంగళవారం మండలంలోని పేరాయి గూడెం పంచాయతీలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారికి బటర్ మిల్క్, నిమ్మరసం పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘురామ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో చాలావరకు అమల్లో ఉన్నాయని. మహిళలకు ఫ్రీ బస్సు, గృహ జ్యోతి, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలు పెంచటం, రాబోయే రోజుల్లో యావత్ తెలంగాణ రాష్ట్రం ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. ప్రతి పేదవాడి కళ నెరవేరే బాధ్యత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారని అందుకే మనమందరం కలిసి మన ఎంపీ అభ్యర్థి అయిన రఘురాం రెడ్డిని గెలిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున పార్లమెంటులో అడుగుపెట్టేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, కానూరు మోహన్ రావు. నంద్రు రమేష్, చిన్నంశెట్టి సత్యనారాయణ, మిండా హరిబాబు, తగరం ముత్తయ్య. మేక అమర్నాథ్, స్టాలిన్, నాగరాజు సోమరాజు. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసం

**- కాపర్ వైరును చోరీ**

పినపాక,సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని ఈ.బయ్యారం గ్రామం లో గుర్తు తెలియని దుండగులు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి, కాపర్ వైరును చోరీ చేసిన ఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కంది అచ్చిరెడ్డి పొలంలో, గట్ల బాలకోటిరెడ్డి పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకుని పంట సాగుచేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైరును చోరీ చేశారు. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ ఏఈ కావ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



# మీ ఆడబిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి

### -మహబూబాద్ పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత..





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలతో కవిత గెలుపు కాంక్షిస్తూ భద్రాచలం లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. పట్టణములో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమమునకు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవితపాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ ,యు బి రోడ్డు,పాత ఎల్ఐసి బజారురోడ్డు ,చర్ల రోడ్డు పలు పురవీధులలో ఎన్నికల ప్రచారం ర్యాలీని భారీ ఎత్తు నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో అభ్యర్థి మాలోతు కవిత ప్రసంగించారు. మీ ఆడబిడ్డగా ఒకసారి అవకాశం ఇవ్వండి. గెలిపించండి అని ప్రజలని కోరారు. మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆమె చేసిన అభివృద్ధి పనులపై మాట్లాడారు. భద్రాచల ప్రాంతం టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టిఆర్ఎస్ పార్టీ భద్రాచల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దశలో పనిచేయబోతుందని కనుక ప్రజల ఆలోచించి ఒక అవకాశం కల్పించి ఓటేసి నన్ను ఆశీర్వదించమని ఆమె కోరారు.

## మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించండి.- సాదినేని వెంకటేశ్వర్లు.





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీచేస్తున్న సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు,సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవు నూరి మధు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు మండల పరిధిలోని పోలారం పంచాయతీలోని బ ద్దుతండ,మర్రిగూడెం పంచాయతీలోని ఎల్లాపురం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రచార గ్రూప్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించిందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్, బిజెపిలను ఓడించాలని,ప్రజల తరపున నిస్వార్థంగా పోరాడుతున్న సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీఅభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ జడ సీతారామయ్య, ఇల్లెందు టౌన్ కన్వీనర్ కొక్కు సారంగపాణి, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్,మండల నాయకులు తోడేటి నాగేశ్వరరావు,చింత ఉదయ్,ఎట్టి నరసింహారావు, ముసలి సతీష్, వాంకుడోత్ సరోజిని,జోగా కాంతారావు,ఇరప విజయ్,పూణెం కోటన్న,తేజావత్ లాలు,పూణెం రాంబాబు,భానోత్ రాజన్,వాంకుడోత్ హర్ష,గొగ్గల రాజు,ఇరుప పగడయ్య,జోగ రమేష్,కల్తి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీ నీ ఓడించండీ

### -కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్ నాయక్ ను గెలిపించండి.
### -సీపీఎం పిలుపు.





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ ను గెలిపించాలని, మతోన్మాద కార్పోరేట్ విధానాలు అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జనరల్ బాడీ సమావేశం స్థానిక ఏలూరి భవన్లో మండల కార్యదర్శి అబ్దుల్ నబి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,సీపీఎం పార్టీ భద్రాద్రి జిల్లా పార్టీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ముఖ్య అతిధులు గా పాల్గొని మాట్లాడుతు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుండి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పోరిక బలరామ్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీలను, ఐటీలను, సిబిఐలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను లొంగ తీసుకోవడం లొంగని నాయకులపై అక్రమ కేసులు పెట్టించడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మోడీ అమలు చేయలేదన్నారు. పేదలందరికీ రూ 10 లక్షలు ఇచ్చి ఇంటి స్థలము ఇస్తామన్న మాట గాలిలో కలిసిందన్నారు. జీరో అకౌంట్ లో రూ 15 లక్షల ఇస్తామని జీరో అకౌంట్ ఓపెన్ చేసి ఒక్క రూపాయి బిళ్ళ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని,మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఒక్కరి కూడా ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యడన్నారు.రైతు వ్యతిరేక 3 చట్టాలు తెచాడని రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించటం వలన తప్పనిసరి పరిస్థితులలో రద్దు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మోడీ సర్కార్ కి ఎదురయిందన్నారు. రైతులకి కనీసం మద్దతు ధర ప్రకటించనటువంటి పరిస్థితి ఉందన్నారు. ఉపాధి హామీ చట్టంలో రోజుకు రూ 600 లు, సంవత్సరానికి 200 రోజుల పనిగా కలి పిస్తామని పేర్కొని నిధులు కేటాయించలేదన్నారు. మున్సిపాలిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసి పోడు భూములకు పట్టాలివ్వకుండా పోడు రైతులు అందరికీ అన్యాయం చేశారని తెలిపారు. మోడీ పాలనలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాల్ని మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి వ్యతిరేకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్నాడని పేర్కొన్నారు. మోడీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నాడని, బీజేపీని ఓడించి మతోన్మాదాన్ని ఎండగట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ సీపీఎం ఇంచార్జి దుగ్గీ కృష్ణ,భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, సర్వన్ కుమార్ పాసి,సంధ్య,వెంకటమ్మ, తాళ్లూరి పద్మ,శ్రీను, యాకూబ్ పాషా, నాగ రాజు, లక్ష్మణ్, ఆర్ బీ జే రాజు, రాజమొగిలి, వీరభద్రం,వీరస్వామి,కౌసల్య, కోటమ్మ సుజాత నీలారాణి, జ్యోతి, మంగ వెంకన్న,తరులు పాల్గొన్నారు.

## పర్వతనేని ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుకై ప్రచారం..

దమ్మ పేట, సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పర్వతనేని ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. జిల్లా సమస్యలను, పార్లమెంటులో వినిపించాలంటే రఘురామిరెడ్డిని ఎంపీని చేయాలని ఈ క్రమంలోనే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని ఎగరవేయాలని ఆయన ప్రచారంలో ఓటర్లు ను కోరుతున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి సాధ్యమవుతుందని ఈ దిశలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తెచ్చినట్లే కేంద్రంలో కూడా అధికారంలోకి రావాలని, అది ఓటు ద్వారానే సాధ్యమవుతుందని ఆయన ప్రజలకు తెలుపుతున్నారు. ఈ ప్రచారంలో ఆయనతో పాటు యాదవ సంఘం నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, షేక్ పాషా, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టలను మంగళవారం జిల్లా ఎస్పీ డా.రోహిత్ రాజు తనిఖీలు చేశారు.అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 04 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ చెక్ పోస్టుల ద్వారా జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ 1కోటి 19లక్షల 50వేల 531లను, రూ.16,37,324ల విలువ గల 2502 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300 విలువ గల 828 కేజిల గంజాయిని, రూ 11,22,000 విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ.3కోట్ల 53లక్షల 95 వేల 155 లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. పెనగడప, దమ్మపేట మండలం మందలపల్లి, అల్లిపల్లి,అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.అనంతరం అశ్వారావుపేట నందు గల అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు ఏర్పాటుచేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూము వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ తనిఖీలలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి,ఎస్సైలు శ్రీనివాస్,శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డి విజయం తథ్యం

- భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెబుతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ లో సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంటరీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రజా ఆదరణ కోల్పోయిన పార్టీలు గానే మిగులుతాయన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన 10 సంవత్సరాలలో కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. కార్మిక హక్కులను చట్టాలను హరించరని అన్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా ఉన్న సింగరేణినీ ప్రైవేటీకరణ పేరుతో అనేక చట్టాలను తీసుకువచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ అతిపెద్ద బలమైన సంఘమని ఆయన కొనియాడారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా మాట్లాడుతూ సిపిఐ పార్టీ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీ కి అనేక సంవత్సరాల అనుభవం ఉన్నదన్నారు. అనునిత్యం కార్మిక కర్షకుల సమస్యలపై పోరాటం చేస్తూ కార్మికుల పక్షాన నిలబడే కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. సింగరేణి సంస్థలో జరిగిన కార్మిక ఎన్నికల్లో అనేక దఫాలు సింగరేణి సంస్థ కార్మికుల తరఫున ప్రాతినిధ్యం వహించిన ఘనత ఏఐటియూసిదే అని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, క్రిస్టఫర్, వట్టికొండ మల్లికార్జున్, రమణ మూర్తి, వీరాస్వామి, గిద్దాడ నగేష్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, శివ ప్రసాద్, సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్, రామనాథం, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, ఆసిఫ్, ఆభీద్, ఉర్దూగర్ చైర్మన్ నయిం ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి





జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్న్యూస్)– జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మంగళవారం ఐడిఓసిలో కార్యాలయం లో సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాకు కేటాయించిన 344 బ్యాలెట్ యూనిట్లు కురాజకీయ పార్టీ నాయకులసమక్షంలో రాండమైజేషన్ పూర్తి చేశామని ఆమె తెలిపారు. ఇల్లందు (111) నియోజకవర్గ కు 20, కొత్తగూడెం (117) నియోజకవర్గం కు 32 కంట్రోల్ యూనిట్స జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ దారా ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎన్ఐసి సుశీల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ జనతా పార్టీ నుంచి నోముల రమేష్, బి.ఎస్.పి పార్టీ నుంచి జే ఆనందరావు, సిపిఎం పార్టీ నుంచి ఏ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మంగళవారం పాల్వంచ మున్సిపాలిటీ , ములకపల్లి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో వసతులు, త్రాగునీటి సమస్యలు, ఉపాధి హామీ పథకం పనులు %ష%గా తనిఖీ చేయడం జరిగింది.ఈ క్రమంలో పాల్వంచ బస్టాండ్ ఏరియా, రాజీవ్ మార్కెట్ రోడ్, శాస్త్రిబొమ్మ రోడ్, ప్రాంతాలలో పారిశుద్ధ్య, మురుగు కాలువల పూడిక తీయుట, చెత్త సేకరణకు పురపాలక సంఘం సిబ్బంది ఏ విధంగా చేస్తున్నారు అని ప్రజల వద్ద అభిప్రాయం తీసుకోవడం జరిగింది.మార్కెట్ రోడ్ లో ఇరువైపులా ఉన్న డ్రైన్ల మూతలు తొలగించి తక్షణమే పూడిక తీత పనులు చేపట్టమని ఆదేశించడం జరిగింది.రోడ్డు కు ఇరువైపులా అనుమతి లేకుండా ఉన్న ఆక్రమణలను తొలగించమని మున్సిపల్ కమిషనర్ పాల్వంచను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన,మున్సిపల్ కమిషనర్ స్వామి, పాల్వంచ ఎమ్మార్వో వేణు, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ,బిజెపి ప్రభుత్వాన్ని గద్దె ధించితేనే దేశానికి మనుగడ

**-రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెకించితేనే దేశానికి మనుగుడఅని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇల్లందు మండలం కొల్లాపురం వేములగడ్డ గ్రామాలలో ఉపాధి హామీ పనుల కార్మికుల వద్ద అనురాధ ప్రచారం చేస్తూ ఆదివాసీల కోసం బడుగు బలహీన వర్గాల పేదల కోసం పనిచేస్తున్న సిపిఐ ఎమ్ఎల్ పార్లమెంటు అభ్యర్థి మురళి కృష్ణ కుండ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక అధిక ధరలు,ఆకలి,నిరుద్యోగ%శీ%, అవినీతితో దేశాన్ని దివాలా తీయించినట్లు మోడీ తిండికి, వేషాలకు అయ్యే కోట్ల రూపాయలు ఖర్చులతో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించవచ్చుని, కార్పొరేట్ సంస్థల అధిపతులకు ఇచ్చిన రాయితీలతో దేశాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆమె అన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీలు చేసిన మోడీ ప్రభుత్వం రైతులకు మద్దతుధర ఇచ్చేందు కు బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని, ప్రధానమంత్రి రైతు బీమా పేరుతో ఇచ్చే ఆరువేల రూ 2000 చొప్పున మూడు దఫాలుగా చెల్లిస్తుందని, రైతులకు రెట్టింపు ఆదాయాలు అందిస్తామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా పాలన చేస్తున్నదని,లక్షలాది మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారని ఆమె విమర్శించారు.ఆదివాసీల కోసం బడుగు బలహీన వర్గాలు,పేదల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎం. ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల మురళీ కృష్ణను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ మోకాళ్ల రమేష్, పివైఎల్ ఇల్లందు మండల కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు,మోకాళ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందలపల్లి గ్రామంలో ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం





దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం పట్టణంలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి ఆరోగ్య హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది కి ఉచితంగా గుండె, కిడ్నీ, ఎముకలు కీళ్లు, మధుమేహ, చర్మ సంబంధిత, గైనకాలజీ విభాగాలలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సుమంత్, హృద్రోగ నిపుణులు డాక్టర్ పొన్నం సుబ్బారావు లతోపాటు డాక్టర్లు కొల్లు శ్రీహర్ష, గుమ్మడి రాఘవేంద్ర బుగ్గవీటి గౌతం తోట లక్ష్మణ్ , 35 మంది వైద్య నిపుణులు పర్యవేక్షించారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన ఫీడ్ దా నీడ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులకు ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు సైనికుల్లా పని చేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలని కార్యకర్తలకు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో దాస్ తండ గ్రామపంచాయతీలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి పరోక్షంగానో, ప్రత్యక్షంగానో చేరాయని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్లను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చి మరింత అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు , బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**-గుండాల సీఐ రవీందర్**




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతం పెంచాలని గుండాల సీఐ రవీందర్, ఎస్సై కిన్నెర రాజశేఖర్ సూచించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి విధ్వంస సంఘటనలు జరగకుండా ప్రజలకు మనోధైర్యం కల్పించడంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గుండాల సీఐ ఎల్ రవీందర్ నేతృత్వంలో మంగళవారం సాయంత్రం వారపు సంత తో పాటు పురవీధుల్లో పోలీసులు ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇతరుల మనోభావాలు దెబ్బతినే పోస్టులపై నిఘా ఉంటుందని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

పినపాక, సూర్య(మేజర్న్యూస్) - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపేలక్ష్యంగా మంగళవారం పినపాక మండలం టీ. కొత్తగూడెం, ఉమేష్ చంద్రనగర్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు మీద ఓటు వేసి మన రాహుల్ గాంధీ ని ప్రధాని గా చూడడమే ప్రధాన లక్ష్యంగా ప్రచారాన్ని సాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ పినపాక మండలా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు షేక్ మాదార్ సాహెబ్, జెనరల్ సెక్రాటరీ జక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలో భారీగా చేరికలు



-ఖమ్మం జిల్లాలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

-మోడీని మూడోసారి ప్రధాని చేస్తాం

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నుంచి బిజెపి పార్టీ నాయకులు బానోత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో యువకులు, మహిళలు, యువత సుమారు 100 మంది కార్యకర్తలు బీజేపీ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు జీవీకే మనోహర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేయరు. వారికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవీకే మనోహర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను పేద పడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావునీ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు బిజెపి పార్టీ పెద్దపీట వేస్తుందని ఉద్యమకారులంతా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీనీ వదిలి బిజెపి పార్టీలో చేరాలన్నారు. దేశ రక్షణ మోడీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుపునకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.



ప్రపంచ దేశాలలో భారతవాణిని అగ్రగామిగా నిలుపుకోవడం కోసం భారతదేశంలో సుస్థిర శక్తివంతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుందామన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ లాంటి వ్యక్తులు ప్రధానిగా ఉండడం ఎంతో అవసరం అన్నారు. తాండ్ర వినోద్?రావు లాంటి వ్యక్తులను పార్లమెంటుకు పంపిస్తే మన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని మోడీ నాయకత్వంలో ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మరోసారి మోడీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నరేంద్రబాబు, బానోతు హనుమంతు నాయక్, టాకు నాయక్ భీముడు నాయక్, వెంకటయ్య నాయక్, బానోత్ మంగి, బానోత్ బురు నాయక్, శ్రీనివాస్ నాయక్, బానోత్ కిషన్ నాయక్, కమల, సునీత, అజ్మీరా, నేతాజీ, భూక్యా రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాధన్' స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

**- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఇంటర్, పాలిటెక్నిక్‌లలో మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందే విద్యార్థుల కొరకు సరోజిని దామోదర్ ఫౌండేషన్ వారు అందిస్తున్న "విద్యాధన్" స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మరియు గుర్తింపు పొందిన పాఠశాలలో పదవ తరగతిలో 9 జీపీఏ సాధించి, సంవత్సర ఆదాయం 2 లక్షలు కలిగిన వారు ఈ స్కాలర్షిప్ లు పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు తమ పదవ తరగతి మార్కుల మెమో , ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో వెబ్‌సైట్ లో జూన్ 15వ తేదీలోపు ఆన్లైన్ లో వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. అర్హులైన వారికి జులై 7వ తేదీన ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించ బడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా 10 వేల నుండి 60 వేల వరకు స్కాలర్షిప్ లు అందుతాయని, అన్నీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 8520860785, 9663517131 అనే నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## కొత్తగూడెం ఏరియా లో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా లోని పివికె5,ఏరియా వర్క్ షాప్, హెడ్ ఆఫీస్ లలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఉద్యోగులను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. వీరి వెంట వనమా రాఘవేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం ఇంచార్జ్ ఉప్పలపాటి వెంకటరమణ, టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసాన వీరభద్రం, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భదవత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ టీబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్,జి సుజా శ్రీనివాస్, గణేష్, వెంకటేష్ ,శంకర్, సూర్యనారాయణ, శివ, సూరజ్,మోరే భాస్కర్, అనుదీప్, అశోక్, ఖాజా బి ఆర్ఎస్ పార్టీ టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కి 1969 ఉద్యమకారుల మద్దతు..

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘురామిరెడ్డి విజయానికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ తొలి, మాలి దశ సమితి తెలిపింది. ఉద్యమకారుల సమస్యలను కాంగ్రెస్ తోనే పరిష్కారమవుతాయని అందుకే తాము మద్దతు ఇస్తూ విజయానికి దోహద పడుతమని తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి రఘురామీరెడ్డి నీ చుంచుపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో కలిసి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 1969 ప్రత్యేక తెలంగాణ తొలి, మాలి దశ సమితి ప్రధాన కార్యదర్శి కే జి ఎస్ మాథ్యూస్, కార్యవర్గ సభ్యులు డి .నాగేశ్వర రావు , బ్రహ్మం, జయరాజ్, రామచందర్, సీతారాం, కనకరాజు, వీరాస్వామి, అప్పా రాజయ్య, లక్ష్మీనారాయణ , భాస్కర్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కారు గుర్తుకు ఓటే వెయ్యాలి - కేసీఆర్ సారే మళ్ళీ రావాలి

**- కూసన ఆద్వర్యంలో నామ గెలుపుకై జోరుగా ప్రచారం**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- కారు గుర్తుకు ఓటే వెయ్యాలని, కేసీఆర్ సారే మళ్ళీ రావాలి అంటూ ఖమ్మం పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపుకోసం బాబు క్యాంప్ లో స్థానిక ఎంపీటీసీ, టిబిజికేఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం ప్రచారం చేపట్టారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలసి బాబు క్యాంప్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూసన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీ సిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలే స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుక చందర్, రవి, నవీన్, యోగానందం,దీపక్, బాబా, మీసాల లలిత,పి లలిత, జుబేదా, జాహేదా,రూబీనా, కళావతి,
అనితా తదిరలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

బుధవారం 08, మే 2024

# ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు?

**-ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు**
**-మితిమీరిన వేగంతో వెళ్తున్న ట్రాక్టర్లు**
**-ఎటువంటి అనుమతులు లేకుండా ఎలా రవాణా చేస్తున్నారు?**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– పగలు రాత్రి తేడా లేకుండా విపరీతమైన వేగంతో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యజమానులకు డ్రైవర్లకు వేగం తగ్గించి నిదానంగా వెళ్ళమని చెప్పి చెప్పి విసిగిపోయిన గ్రామస్తులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని సాయి నగర్ లో మంగళవారం ఏకలవ్య పాఠశాల నిర్మాణం పనులకు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో వెళుతున్నాయని పగలు రాత్రి తేడా లేకుండా తమ గ్రామం నుండి ఇసుక రవాణా చేస్తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని వారు ప్రశ్నిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలంతా తమ తమ ఇళ్ళ ముందు ఆడుకుంటున్నారని ట్రాక్టర్లు విపరీతమైన వేగంతో వచ్చి జరగడానికి ప్రమాదం ఏదైనా జరిగితే ట్రాక్టర్ల యజమానులు బాధ్యత వహిస్తారా అంటూ మండిపడుతున్నారు. ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి ఇసుక తోలడాన్ని తాము వ్యతిరేకించడం లేదని నిదానంగా వెళ్ళమని చెబితే ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పట్టించుకోవడంలేదని అందుకే ట్రాక్టర్లను అడ్డుకున్నామని గ్రామస్తులు తెలిపారు. కాగా గ్రామస్తులు నిలుపుదల చేసిన ట్రాక్టర్లకు మైనింగ్ అధికారుల నుండి గాని, రెవెన్యూ అధికారుల నుండి గాని ఎటువంటి అనుమతులు లేకపోవడం గమనార్హం. ఈ విషయమై సూర్య పత్రిక విలేకరి చర్ల తహసిల్దార్ కు చరవాణి ద్వారా సమాచారం అందించగా సిబ్బందిని పంపిస్తామని తెలిపారు. కానీ అక్కడికి సిబ్బంది ఎవరు రాలేదు.

## దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ముద్దులగూడెంలో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో బీఆర్యస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి నామా నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మతోన్మాద పాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించండి

**– లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం.**
**–ఇండియా కూటమిని గెలిపిద్దాం**
**– ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు**



కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద పాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించి,లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు కోశాధికారి పి సతీష్ పిలుపునిచ్చారు.మంగళవారం ఇల్లందు గెస్ట్ హౌస్ బంగ్లాస్ లో జరిగిన మీటింగ్లో వారు మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖున జరగబోయే 18 వ లోక్సభకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలో రావడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నదని, గత ఎన్నికలలో ప్రజలకు. కార్మికులకుఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నేడు తిరిగి అధికారం రావడానికి ప్రయత్నిస్తున్న బిజెపిని దాని మిత్రపక్షలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలు ఎన్డీఏ కూటమి అభివృద్ధిని నీతివంతమైన పాలన ఇస్తామని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిందని వచ్చిన దగ్గర నుండి కార్పొరేట్ వర్గాలసేవలలో తరించిందని,నూతన ఆర్థిక విధానాలను ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతం చేసి అమలు జరిపిందని దేశభక్తి ముసుగు ధరించి ప్రచారం చేసుకున్నదని, కానీ దేశ ముఖ్య వనరులు ఇంధనం నౌకాశ్రయాలు విమానయనం సహజ నిక్షేపాలు ఖనిజాలన్నిటిని దేశ విదేశీ కార్పొరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెట్టిందని విమర్శించారు. పబ్లిక్ సెక్టార్ ను ధ్వంసం చేసిందని చిన్న పరిశ్రమలను మోసం చేసిందని రెండో దప అధికారంలోకి వచ్చాక ఈ దూకుడును మరింత పెంచిందని, తన ఆర్ఎస్ఎస్ ఎజెండా ద్వారా ఉమ్మడి సివిల్ కోడ్ చట్టం కాశ్మీర్లో 370 ఆర్టికల్, అయోధ్యలో రామాలయం ఇత్యాది తన మైనారిటీ మత వ్యతిరేక ఎజెండాను అమలు జరిపిందని, దేశంలో ప్రజల సమైక్యత సహజీవనాన్ని దెబ్బతీస్తూ విభజనను విద్వేషాలను పెద్ద ఎత్తున పెంచి పోషించిందన్నారు.మరోవైపు లాభాలలో ఉన్న ఎల్ఐసి లాంటి సంస్థలను బ్యాంకులను రైల్వేలను ప్రైవేటీకరించిందని, దేశంలో ఉన్న అశేష ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపకుండా ప్రశ్నించే వారిపై ప్రజా ఉద్యమాలపై హక్కులపై తీవ్ర అణిచివేత కొనసాగించిందని,ఎదురు తిరిగిన మేధావులపై ఉప చట్టాలు మోపి జైలుకు పంపించిందని, పాత్రికేయ స్వేచ్ఛ లేకుండా అనేక మందిని అణిచివేసిందని, ఈ రకమైన అప్రికటిత ఎమర్జెన్సీని దేశంలో కొనసాగిస్తున్నదని ఆరోపించారు. బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ మేధావులు విద్యావంతులు ప్రతిపక్షాలు వామపక్షాలు ఐక్యంగా ఈ ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పులు చేయాలని కార్మికుల పని గంటలు 12 గంటలకు పెంచాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రానీయకుండా కార్మికులు ముఖ్య భూమిక పోషించాలని తగిన విధంగా మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజశేఖర్. కార్మికులు రోజా. లలిత శారద. సురేష్ .మల్లేశ్వరి .రాజు. శంకర్. రామకృష్ణ. రాజేష్ .తార. అస్లీ. రాధా. కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు .

## తెలంగాణ సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో ఎక్సలెంట్ బాషా హైస్కూల్ విద్యార్థి ఎంపిక

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)దేశ వ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూళ్లలో 6,9 వ తరగతుల్లో ప్రవేశలకు జనవరి 28 న ఆఫ్ లైన్ విధానం లో ఎన్టీఏ ఏఐఎస్–ఎస్ఈ ఈ –2024 ప్రవేశ పరీక్ష నిర్వహించింది. గురువారం విడుదల చేసిన సైనిక్ స్కూల్ ప్రవేశ%శీ% పరీక్ష ఫలితాలలో పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి సైనిక్ స్కూల్ లో సీట్ సాధించడం గొప్ప విషయం అని పాఠశాల డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్ అన్నారు.జానంపేట గ్రామానికి చెందిన రామటెంకి గౌషిక్ తేజ్ 5వ ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో 5వ తరగతి చదువుతూ సైనిక్ స్కూల్ లో సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం తో పంచుకున్నారు. ఉపాధ్యాయుల కృషి తో, బట్టి విధానం కాకుండా, అర్థం చేసుకొని అవగాహన చేసుకునే విధంగా పాఠాలు చెప్తారని గౌశిక్ తేజ్ తల్లిదండ్రులు అన్నారు.ఈ సందర్భంగా ఎక్సెలెంట్ స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో బట్టీ చదువుకు స్వస్తి చెప్తూ మొన్న పదవ తరగతి ఫలితాలలో 10/10 7గురు విద్యార్థులు సాధించారు అని, గోషిక్ తేజ్ ఉపాధ్యాయులు చెప్పింది చాలా శ్రద్ధ గా వింటాడు అని, క్రమశిక్షణ తో అన్నింట్లో చాలా చురుకుగా ఉంటాడు అని అన్నారు.ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ యాజమాన్యం విద్యార్థిని శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ స్కూల్ గ్రూప్ అఫ్ చైర్మన్ యూసుఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్స్ యాకుబ్ షరీఫ్, ముక్కు వెంకట నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మోడీ,బిజెపి ప్రభుత్వాన్ని గద్దె ధించితేనే దేశానికి మనుగడ

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మోడీ,బిజెపి ప్రభుత్వాన్ని గద్దె ధించితేనే దేశానికి మనుగడ అని అఖి ల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పార్లమెంటు ఎన్నికల టేకులపల్లి మండలం కన్వీనర్ హర్జ, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ అన్నారు. మంగళవారం బిజెపి అధికారంలోకి వచ్చాక అధిక ధరలు, ఆకలి, నిరుద్యోగ%శీ%, అవినీతితో దేశాన్ని దివాలా తీయించినట్లు మోడీ తిండికి, వేషాలకు అయ్యే కోట్ల రూపాయ లు ఖర్చులతో రైతులకు గిట్టుబా టు ధరలు కల్పించవచ్చని మంగళవారం తొమ్మిదో మైల్ బేతంపూడి ఏరియాలలో ఉపాధి హామీ కార్మికుల వద్ద రెండు న్యూడేమొక్రసీల ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీలు చేసిన మోడీ ప్రభుత్వం రైతులకు మద్దతుధర ఇచ్చేందు కు బిజెపి ప్రభుత్వం నిరాకరి స్తుందని, ప్రధానమంత్రి రైతు బీమా పేరుతో ఇచ్చే ఆరువేల రూపాయలు 2000 చొప్పున మూడు దఫాలుగా చెల్లిస్తుందని, రైతులకు రెట్టింపు ఆదాయాలు అందిస్తామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా పాలన చేస్తున్నదని లక్షలాది మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారని విమర్శించారు. ఆదివాసీల కోసం బడుగు బలహీన వర్గాలు, పేదల కోసం పని చేస్తున్న సిపిఐ(ఎం. ఎల్) న్యూడెమొక్రసీ అభ్యర్థి మోకాళ్ల మురళీ కృష్ణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భూక్యా హర్జా, కో కన్వీనర్ కల్తీ వెంకటేశ్వర్లు, గుగుతోతు రామచందర్, బాలు, సజన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధి నిర్వహణకు వెళ్లిన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ గా పరిగణించాలి

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరగనున్న నేపథ్యంలో ఎన్నికల్లో విధి నిర్వహణకై వెళ్తున్న సింగరేణి ఉద్యోగులకు ప్లే డే వర్తింపజేసి ఓడి అలవెన్స్ లో మంజూరు చేయాలని ఎలక్షన్ కమిషన్ వారిని బిఎంఎస్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఏబికేఎంఎస్ -బిఎంఎస్ జెబిసిసిఐ సభ్యుడు పి.మాధవ నాయక్ మాట్లాడుతూ 2023న నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ రోజున అనుసరించే విధానం పరిగణించి ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు, పేషీట్ అధికారులు 8021 కోడ్‌ను పోస్ట్ చేయాలని సింగరేణి యజమాన్యం ఆదేశించినదన్నారు. ఇది ఉద్యోగుల సెలవుదినం వేతనంతో సమానంగా ఉంటుంది. ఇంకా, 02 రోజుల మస్టర్లు సంవత్సర మస్టర్ లలో జోడించబడలేదు, దీనివలన ఉద్యోగులు సంవత్సర హాజర్ల వలన వచ్చే జీతం లీవులు నష్టపోవడం



జరిగినదన్నారు. ఇది ఎన్నికల వంటి ముఖ్యమైన అసైన్‌మెంట్‌లో ఉద్యోగులకు నష్టమన్నారు. అలాగే, ఎస్ అండ్ పి సి సెక్యూరిటీ సిబ్బందిని 05 రోజుల పాటు ఎన్నికల విధుల్లో నియమించారని, వారి విషయంలో కూడా అదే విధానాన్ని అనుసరించారని తెలిపారు. ఎన్నికల విధుల్లో చేరిన ఉద్యోగులకు టీఏ , డీఏ కూడా అందలేదన్నారు. పేర్కొన్న సమస్య పరిష్కారాన్ని ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. పోలింగ్ రోజులో ప్లే దేని మంజూరు చేయాలని ఎస్సిసిఎల్ మేనేజ్‌మెంట్‌కు తగిన ఆదేశాలు జారీ చేయాలని పి మాధవ నాయక్, కార్యదర్శి, అఖిల్ భారతీయ ఖదాన్ మద్దూర్ సంఘ్-బిఎంఎస్ అభ్యర్థించారు. కావున అర్హత ప్రకారం టి ఏ, డి ఏ చెల్లింపు మరియు ఉద్యోగుల వార్షిక మస్టర్లకు ఎన్నికల డ్యూటీ మస్టర్లను జోడించడానికి శాప్ లో అవసరమైన అప్‌డేషన్‌ను చేయడానికి ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యానికి వెంటనే తగిన ఆదేశాలు జారీ చేయాలని పేర్కొన్నారు.

# మిత్రపక్షాలు బలపరుస్తున్న ఆర్ఆర్ఆర్ నే గెలిపించండి



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలో విద్యానగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్,కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరరావులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మిత్రపక్షాలు సిపిఐ,సిపిఎం,టీజేఎస్, బలపరుస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహా యం రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులను కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని అందరినీ పేరుపేరునా కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, నాగేంద్ర త్రివేది,చీకటి కార్తీక్, కాల్వ నాగభూషణం, రామనాథం, శివఎస్కే గౌస్, విప్లవ రెడ్డి, జల్లి కిరణ్, లక్ష్మణరావు, ఫిట్ కార్యదర్శులు, గోపి కుమారస్వామి, చిలక రాజయ్య, మోహన్ రెడ్డి, శంకర్ బాబు, కుమార్, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, దేవేందర్, రమేష్, సవిర్, కొప్పుల కుమార్, ఖజా పాష, పరశురాం, బ్రాంచి కార్యదర్శులు, సెంట్రల్ కమిటీ మెంబర్స్, ట్రెజరర్ ఆర్గనైజర్స్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊకంటి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - మిత్రపక్షాల బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ్ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు, ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకంటి గోపాలరావు ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మూడో వార్డు ఐదో వార్డులో ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఊకంటి గోపాలరావు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రుణం తీర్చుకోవాలని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తుందని మొట్టమొదటిగా మహిళలకు ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అట్లాగే 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని కూడా అమలు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మిగతా పథకాలను కూడా త్వరలోనే పూర్తి చేస్తుందని తెలియజేశారు. రఘురాం రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్, 5వా వార్డ్ కౌన్సిలర్



అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే వీరబాబు, ఆకునూరి కనకరాజు,కమర్, తాండ్ర నాగబాబు, గొల్ల శీను, కౌన్సిలర్స్ తంగేళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, మహేష్ గౌడ్, మున్నా షేర్, రాములమ్మ, దుర్గరాజు, సతీష్, మహేష్, కృష్ణ, వెంకన్న, ప్రభాకర్, పందు శ్యామ్, కంజర్ల రాము, ఆకునూరి సుప్రియ, ట్యాదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం స్టేడియంలో ప్రచారం చేసిన ఆర్ఆర్ఆర్

-పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో మంగళవారం ఉదయం ఆయన ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ను కలిసి చేతి గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని, దేశంలో బీజేపీ పాలనకు బైబై చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ.మురళి,కోనేరు.చిన్ని,ఊకంటి గోపాల్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, వీరబాబు,కరీం పాషా మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

